


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 06 డిసెంబర్ 2025

పేజీలు 8





# ఎట్టకేలకు కదిలిన అంగన్వాడి ఆయా ఫైల్

- గరుడంపల్లి ఆయా పదోన్నతికి రంగం సిద్ధం
- 5సార్లు పీడీ కార్యాలయానికి ఫైలు వెళ్లిన...
- పట్టించుకోని అధికారులు
- స్థానిక సి డి పి ఓ నిజాయితీగా పని చేసిన అబాండాలు
- మంత్రి కార్యాలయం ఇన్ఛార్జ్ హరీష్ బాబు సీరియస్ గా తీసుకోవడంతోఫైల్ కు మోక్షం
- ప్రస్తుతం ప్రాజెక్టు డైరెక్టర్ టేబుల్ పైకి చేరిన ఫైలు

**నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్

ధర్మవరం మండలం గరిడంపల్లి అంగన్వాడి ఆయా పదోన్నతి ఫైల్ ఎట్టకేలకు కదలిక వచ్చింది. స్థానిక సిడిపిఓ నిబంధనలో మేరకు పదోన్నతి ఫైల్ ను 5సార్లు పిడి కార్యాలయానికి పంపిన పట్టించుకోలేదన్నట్టు తెలుస్తోంది. సిడిపిఓ సక్రమంగా తమ విధులు నిర్వర్తించిన ఓ అంగన్వాడీ టీచర్ తో పాటు కొందరు ఆమెపై లేనిపోని అభాండాలు వేస్తూ వచ్చారు. నిజం లేదా నిజాయితీ ఎప్పటికైనా దాగకుండా పోదు అని పెద్దలు అంటుంటారు. ప్రస్తుతం అదే జరిగింది. ఈ విషయంపై నేటి దినపత్రిక సూర్య ల పలు కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. దీంతోమంత్రి కార్యాలయ ఇన్ఛార్జ్ హరీష్ బాబు గరిడంపల్లి అంగనవాడి ఆయా పదోన్నతి విషయంపై సీరియస్ గా పరిగణించడంతో విషయం బయటపడింది. సిడిపిఓ 5 సార్లు పదోన్నతి ఫైలు దాఖలాలు నేరుగా ఐసిడిఎస్ ఉన్నతాధికారికి పంపగా ఇక ఏమి చేయలేని పరిస్థితిలో పదోన్నతికి రంగం సిద్ధం చేసినట్లు మంత్రి కార్యాలయ సిబ్బంది ద్వారా తెలుస్తోంది.

03

### ప్రాజెక్టు డైరెక్టర్ కోర్టులో పదోన్నతి ఫైల్....

గరుడంపల్లి అంగన్వాడి ఆయా పదోన్నతి ఫైల్ ప్రస్తుతం సత్యసాయి జిల్లా అధికారిని పిడి టేబుల్ పైకి చేరినట్లు తెలుస్తోంది. ఆమె సంతకం చేయడమే తరువాయి తిరిగి ఆర్డిఓ కార్యాలయం ఫైల్ చేరుకుంటుంది. దీంతో ఆయా కు పదోన్నతి యోగ్యం లభించే అదృష్టం వరించనుంది. అంతకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదుసార్లు పదోన్నతి ఫైలు స్థానిక సిడిపిఓ కార్యాలయం

## విద్యార్థులు తమ భవిష్యత్తును వారే నిర్మించుకోవాలి

**అభ్యుదయ విద్య లక్ష్యంగా మెగా టీచర్స్-పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట**

**విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**



తనకల్లు మేజర్ న్యూస్ : మండల పరిధి లోని సిజి ప్రాజెక్టు గురుకుల గిరిజన బాలికల కళాశాలలో శుక్రవారం మెగా టీచర్స్,పేరెంట్స్ డే సందడిగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని.. వ్యక్తిత్వం, సామాజిక విలువలు, నైపుణ్యాల ప్రోత్సాహమే అసలు విద్య అని స్పష్టం చేశారు. ఒక్క విద్యార్థి ఎదుగుదలకు గురువు, తల్లిదండ్రుల సమన్వయమే మౌలిక బలం అని పేర్కొన్నారు. విద్యార్థుల సమ తుల్య భివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే స్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట పేర్కొన్నారు.ఇంత విశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నటువంటి విద్య ఆలయా లు విద్యార్థుల్లోని పోటీ సామర్థ్యం, కలలు, నైపుణ్యాలను పునరుద్ధరిస్తున్నాయి. గురువులదే బాధ్యత తల్లిదండ్రులదే

మిగతా 2లో



## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన నగర కమిషనర్ బాలస్వామి



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : రోజువారి పారిశుద్ధ్య పనుల పర్య వేక్షణలో భాగంగా నగర కమిషనర్ బాలస్వామి శుక్రవారం సూర్య నగర్ రోడ్డులో జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత పనులను పరిశీలించారు. తదుపరి ప్రధాన రహదారుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తదుపరి బళ్ళారి రోడ్డు అన్నా క్యాంటీన్ సందర్శించి అక్కడ అల్పాహా రం నాణ్యతను పరిసరాలు పరిశుభ్రతను పరిశీలించారు. కమిషనర్ బాలస్వామి జూనియర్ కాలేజ్ అన్నా క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా మధ్యాహ్నం భోజనం చేసి, రుచి, నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా అక్కడ ఉన్న విద్యార్థులు, ప్రజలతో నేరుగా మాట్లాడి అన్నా క్యాంటీన్ పనితీరు పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్ సిబ్బంది కి కూడా సమయ పాలనలు, నాణ్యత, పరిసరాల పరిశుభ్రత పై తగిన సూచనలు చేశారు.కార్యక్రమంలో డిప్యూటీకమిషనర్ పావని పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..

**మూలన పడవేసిన లక్షలు విలువ చేసే యంత్రాలు వాహనాలు**

అనంతపురం టౌన్, మేజర్ న్యూస్



అనంతపురం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరింది. ప్రభుత్వ సొమ్ముతో లక్షలకు లక్షలు విలువచేసే వాహనాలను కొనుగోలు చేసి వాటిని ఉపయోగించకుండా మూలన పడేశారు. నగరంలో విద్యుత్తీగలకు అడ్డుగా

మిగతా 3లో




## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణం

- ప్రసవం కోసం వచ్చిన వారికి వైద్యం చేస్తున్న స్వీపర్
- ఏకంగా ప్రసవ వేదనకు సూదులు వేసి ప్రసవం చేస్తున్న స్వీపర్
- ప్రసవనంతరం చిన్నారులలో ఇన్ఫెక్షన్ తో కంటి చూపు కోల్పోతున్న వైనం
- చోద్యం చూస్తున్న నర్సింగ్ సూపరింటెండెంట్
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో దారుణం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. గైనికాలజీ విభాగంలో వైద్యులు వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ఎలాంటి అనుభవం, విషయ పరిజ్ఞానం లేని అప్పుడప్పుడు శానిటేషన్ వర్కర్ గా పనిచేసే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకంగా తన పేరును భయభ్రాంతులకు గురి చేసే విధంగా మార్చుకున్న ఆ ఫైర్ బ్రాండ్ ఏకంగా ప్రసవానికి వచ్చిన వారికి సూదులు వేస్తూ వారికి త్వరితగతిన ప్రసవం జరిగేలా చేస్తుంది. ఆమె చేస్తున్న ఈ చర్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షించాల్సిన నర్సింగ్ సూపరింటెండెంట్ కనీసం వైద్యం కోసం వచ్చిన వారికి సూదులు ఎవరు వేస్తున్నారో తెలుసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో జరగటం అత్యంత బాధాకరం.

02

అనంతపురం, మేజర్ న్యూస్

### ప్రసవ వేదనతో బాధపడుతున్న వారికి సూదులు వేస్తున్న వైనం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకమైన విభాగం గైనకాలజీ విభాగం ఇందులో విధులు నిర్వహిస్తున్న వందల సంఖ్యలో ఉన్న సిబ్బంది వైద్యులు ఇతర సహాయక సభ్యులు ఉన్నప్పటికీ ఎలాంటి

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

### విద్యా కమిటీ చైర్మన్ తమ్మేపల్లి గోపాల్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని తెదేపా నాయకుడు, విద్యా కమిటీ చైర్మన్ తమ్మేపల్లి గోపాల్, తమేపల్లి జయరాం పేర్కొన్నారు.. శుక్రవారం మండలంలోని తమ్మేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ విద్య ఉంటేనే ఏదైనా సాధించవచ్చని, విద్యతోనే పేదరిక నిర్మూలన జరుగుతోందని గోపాల్ అన్నారు.. ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు విద్యార్థులకు నేర్పించి ఉన్నత శిఖరాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు గోపాల్ సూచించారు.. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు తమ్మేపల్లి జయరాం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నేడు సీమ మీదుగా చర్లపల్లి-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ నేడు (ఈనెల 06 శనివారం) చర్లపల్లి-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసును నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 07141 ప్రత్యేక రైలు శనివారం రాత్రి 09:15 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి, ఆదివారం ఉదయం 11:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల,కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తోంది.

## విశాఖ రైల్వేజోన్ ప్రిన్సిపల్ సిఇఇగా తపన్ కుమార్ సిన్హా...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ విద్యుత్ విభాగం ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా ఐ ఆర్ ఎస్ ఇ ఇ అధికారి తపన్ కుమార్ సిన్హాను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకు లు రవీందర్ పాండే ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఏ పి శర్మ నవంబర్ లో పదవీ విరమణ చేశారు.దీంతో ఆయన స్థానంలో ఈస్టన్ రైల్వేజోన్ లో ఇఇఎం సిఇఇ గా పనిచేస్తున్న టి పి సిన్హా ను బదిలీ చేశారు. కాగా ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న కె.నాగేంద్ర ప్రసాద్ ను ఈస్టన్ రైల్వే జోన్ ఇఇఎం సిఇఇ గా సర్దుబాటు చేశారు.

# ఎర్రగుడి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో పయ్యావుల సోదరులు (శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి కేశవ్) ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి బళ్లారి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. కమ్యూనిటీ ఐ స్క్రీనింగ్ కార్యక్రమంలో మొత్తం 58 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగింది. వారిలో 22 మందికి కంటి శుక్ల%శీ% ఉన్నట్లు గుర్తించామని, వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రాథమికోన్నత పాఠశాల నందు 66 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ చేయడం జరిగింది వారిలో నలుగు విద్యార్థులను చికిత్స కోసం రాయదుర్గం విజన్ సెంటర్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, ఎర్రి స్వామి, ప్రభాకర, చిరంజీవి, వైద్య సిబ్బంది మారన్న, కరి బసవ, వాసు, మల్లికార్జున్, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ప్రజలు కలిసి పండుగలు చేసుకోవాలి

### పార్టీలకు అతీతంగా ప్రజలు పండగలు చేసుకోవాలి - ధర్మ తేజ



**కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో ప్రజలు కక్షలకు కారుణ్యలకు పోకుండా కలిసి పండుగలు చేసుకోవాలని ఐదుకళ్ళు గ్రామ ప్రజలకు ధర్మ తేజ సూచించారు. పట్టణంలోని ప్రజా వేదికలో గత నాలుగు నెలల నుండి ఆ గ్రామంలో పండుగలు సమయంలో ఒకరికొకరు దూషించుకోవడం, కులాలపై చిచ్చు పెట్టుకుని గొడవలకు పడడం మంచిది కాదని, ఐదు కళ్ళు గ్రామ ప్రజలకు ధర్మ తేజ సూచించారు.



# ఆ పాఠశాలలో విద్యార్థులు చిచ్చరపిడుగులే

**కాళ్లకు గజ్జ కట్టి నాట్యం చేస్తే చూడటానికి రెండు కళ్ళు చాలవు**

**ఆ విద్యార్థులు కరాటీలో పంచ్ కొడితే పడిపోవాల్సిందే**

**చెస్ ఆడితే అవతలివారికి దిమ్మతిరిగి పోవాల్సిందే**

**కబడ్డీలో కూతకెళ్తే అవతలి వారు అవుట్ కావాల్సిందే**

**క్రికెట్లో బ్యాట్ పడితే సిక్స్ తప్పనిసరి**

**స్కేటింగ్ లో కాళ్లకు చక్రాలు కడితే ఇక అడ్డుండదు.**

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలలు అంటే అధికంగా ఫీజులు వసూలు చేయటం, విద్యార్థులను చదువుల పేరుతో ఒత్తిడికి గురిచేయడం, కనీసం ఆడుకోవడానికి ఆటస్థలం కూడా లేని పాఠశాలలు ఎన్నో చూసింటాం. కానీ ఈ పాఠశాల మాత్రం క్రీడలకు పెట్టింది పేరు. ఒక క్రీడా కాకుండా అనేక క్రీడల్లో విద్యార్థులు రాణిస్తూ చిచ్చర పిడుగుల్లా దూసుకెళ్తున్నారు.

**చదువుతోపాటు క్రీడల్లోనూ రాణింపు :** గుంతకల్ పట్టణంలోనే ధోనిముక్కల రోడ్డుకు మాంటేస్సోరి పాఠశాల ఉంది. ఈ పాఠశాలకు కరస్పాండెంట్ గా నాగార్జున, డైరెక్టర్స్ గా పువ్వాడి శ్రీనివాసులు, అనిల్ కుమార్, వంశీకృష్ణ ఉన్నారు. అయితే ఆ పాఠశాలలో ఎంతో ప్రతిభావంతులు గల విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని వీటివల్ల తెలివితేటలు పెరుగుతాయని భావించి విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. దానిని కొందరు విద్యార్థుల సద్వినియోగం చేసుకొని అనేక క్రీడల్లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణిస్తున్నారు.

**భరతనాట్యం :** లక్ష్మీనారాయణ, లతా దంపతుల కూతురు పూలమాడ సాత్విక ఏడవ తరగతి. అనిల్ కుమార్, యామిని చుక్క దంపతుల కూతురు డి. హిమోస్రా 9వ తరగతి. ముత్యాల బద్రీనాథ్ గుప్తా, జక్కా నాగవేణి దంపతుల కూతురు ముత్యాల జాహ్నవి ఏడవ తరగతి. ఈ ముగ్గురు విద్యార్థినీలు భరతనాట్యంలో జాతీయస్థాయిలో గెలుపొంది ఎన్నో అవార్డులు తీసుకొని ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.

**కరాటి :** శ్రీనాథ్, వసుంధర దంపతుల కుమారుడు లక్షిత్ రఘువర్మ మూడవ తరగతి. సత్యనారాయణ, జ్యోతి దంపతుల కుమారుడు పూలమాడ ఇషాన్ నాలుగవ తరగతి. నరసింహారెడ్డి, నందిని దంపతుల కుమారుడు హర్షిత్ రెడ్డి ఏడవ తరగతి ఈ ముగ్గురు విద్యార్థులు కరాటీలో జాతీయస్థాయిలో రాణిస్తూ ఎన్నో బహుమతులను కైవాసం చేసుకున్నారు.

**కబడ్డీ :** అంజి, నిర్మల దంపతుల కూతురు నిహారిక 9వ తరగతి. కబడ్డీలో రాష్ట్రస్థాయిలో రాణించి ఎన్నో అవార్డులు తీసుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టింది.

**చెస్ :** రాజశేఖర్, మీనాక్షి దంపతుల కుమారుడు కే బాలాజీ తొమ్మిదవ తరగతి.ఈ అబ్బాయి చెస్ లో రాష్ట్రస్థాయిలో రాణించి ముందుకు వెళ్తున్నాడు.

**బ్యాడ్మింటన్ :** చాత్రా, వసంత దంపతుల కూతురు మహంతి 9వ తరగతి. ఈ విద్యార్థిని బ్యాడ్మింటన్లో రాష్ట్రస్థాయిలో రాణించి చిచ్చరపిడుగులా అదరగొడుతుంది.

**స్కేటింగ్ :** రఘు కుమార్, సుధారాణి దంపతుల కుమారుడు శ్రీ ఆన్స ఆరవ తరగతి. ఈ అబ్బాయి స్కేటింగ్ లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం, జాతీయస్థాయిలో రెండవ స్థానంలో రాణిస్తున్నాడు.

క్రికెట్ : నిఖిల్ పాటిల్, అమృత పాటిల్ దంపతుల కుమారుడు సాత్విక్ పాటిల్ ఏడవ తరగతి. ఈ అబ్బాయి క్రికెట్లో జిల్లాస్థాయిలో రాణించి అదరగొడుతున్నాడు. ఈ పాఠశాలలో వీరే కాకుండా ఇంకా అనేకమంది విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చి పెడుతున్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అనుభవం లేని ఓ స్వీపర్ ఏకంగా ప్రసవ వేదన పడుతున్న వారికి సూదులను వేస్తోంది. ఆమె వేసే ఆ సూదుల ద్వారా త్వరితగతిన ప్రసవం అవుతోందని దీనికోసం ఆమెకు వారి కుటుంబ సభ్యులకు కూడా చేయి తడుపుతున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమె చూస్తున్న ఈ పని ద్వారా ప్రసవానంతరం చిన్నారులలో అనేక ఇన్ఫెక్షన్లు చోటుచేసుకుని కంటిచూపు కోల్పోయే పరిస్థితికి దిగజారింది. దీనిపై సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యంత కీలకమైన గైనకాలజీ విభాగంలో గత కొన్ని రోజుల నుంచి అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉంది. వైద్యులు వైద్య సిబ్బంది చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా ప్రసవ వేదనతో అనేకమంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో వారికి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు. కనీస బాధ్యతలను కూడా నిర్వర్తించకుండా రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రసవం కంటే ముందు ఇంజక్షన్ వేయడం వల్ల చిన్నారులలో అనేక ఇన్ఫెక్షన్లు వచ్చి దృష్టి కోల్పోయే పరిస్థితి నెలకొని ఉందని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. విధులను నిర్వహించాల్సిన సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం కారణగానే ఇలాంటి పరిస్థితి నెలకొని ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వారు నిర్లక్ష్య విధులతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శిస్తున్నారు.

**గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారం** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దౌర్భాగ్యమైన కొందరి అధికారుల తీరు కారణంగా దుప్పటి పంచాయతీలు చేస్తున్న ప్రత్యేక క్యాబిన్లో దర్శనమిస్తున్న ఆ అధికారిని వ్యవహారం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏకంగా స్వీపర్ ప్రసవాలు చేస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఆమె అప్పుడప్పుడు యాక్టింగ్ ఎఫ్ ఎన్ ఓ గా కూడా పనిచేస్తుందని దీంతో అసలు ఆమె ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనధికారికంగా ఎఫ్ఎన్ఓ ఎలా అవుతుందంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని అత్యంత గుట్టుచప్పుడు కాకుండా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంబంధిత సిబ్బందితో భారీ మొత్తంలో డబ్బులను తీసుకొని దుప్పటి పంచాయతీ చేసి మౌనం ప్రదర్శిస్తున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా అనేక వ్యవహారాలు గుట్టుచప్పుడు కాకుండా దుప్పటి పంచాయతీలతోనే సరిపెడుతున్నట్లుగా విమర్శలు ఉన్నాయి.

# విద్యార్థులు తమ భవిష్యత్తును వారే నిర్మించుకోవాలి



▸▸ మొదటి పేజీ తరువాయి

సహకారం" అని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు.అదే సమ యంలో విద్యార్థులకు పిలుపునిచ్చుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియో గం చేసుకొని తమ భవిష్యత్తు స్వయంగా నిర్మించు కోవాలి అని సూచించారు. రాష్ట్ర ప్రజల ఆర్థికాబి వృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచి సంక్షేమ పథకాలను విస్తరిస్తోందని వివరించారు.కళాశాల విద్యార్థిని ప్రదర్శించిన నృత్య ప్రతిభను ప్రశంసిం చిన ఎమ్మెల్యే, వచ్చే సమావేశానికి కళాశాలోని 411 మంది విద్యార్థుల తల్లిదండ్రులందరినీ హాజ రుచేయాలని ఉపాధ్యాయులను, విద్యార్థులను కోరారు. 'మీ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వెళ్లడంలో ఇబ్బంది ఉంటే, భోజన వసతి మా సొంత ఖర్చులతో అందజేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థ సారథి మాట్లాడుతూ.. పితృ దేవోభవ, మాతృదేవోభవ, గురుదేవోభవ అని మన విద్యా సంప్రదాయం చెప్తుంది. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే మహత్తర' అని భావ వ్యక్తీకరించారు. విద్యా రంగంలో సమూల మైన మార్పులు తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసి ఆర్థిక అసమానతలు తగ్గించే విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు,తహశీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో రామ్‌కుమార్,ఎంఈఓ కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో మురళి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మేరీ, విద్యా కమిటీ చైర్మన్ రాజమ్మ, సర్పంచ్ రామ చంద్రారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాగే పల్లి చలపతి, ఆనంద్ రెడ్డి, వెంకట నారాయ ణ, సోంపాలెం నాగభూషణ, చిన్నప్ప ఓబులేసు, దామో దర, విజయ్‌కుమార్‌లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి

### ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జాబ్ మేళాకు సంబంధించి వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పర్యావుల కేశవ్ ఆదేశాలతో ఈ నెల డిసెంబర్ 11వ తేదీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నట్లు చెప్పారు. జాబ్ మేళాలో పదో తరగతి నుంచి పీజీ చదివిన ప్రతి ఒక్కరు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7013800115 మొబైల్ నంబర్ ని సంప్రదించాలని సూచించారు.

# ఎట్టకేలకు కదిలిన అంగన్వాడి ఆయా ఫైల్

▸▸ మొదటి పేజీ తరువాయి

నుంచి వెళ్లినా తొక్కి పెడుతూ వచ్చారు. అంగన్వాడి ఆయా కూటమి ప్రభుత్వం అభిమానిగా ఉండడంతో అప్పట్లో జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి లభించకుండా జిల్లా అధికారిని ద్వారా పావులు కదిపినట్లు సమాచారం. మంత్రి సత్యకుమార్, స్థానిక ప్రాజెక్టు డైరెక్టర్ సూచన మేరకు అక్కడ సిడిపిఓ మరోసారి పదోన్నతి ఫైల్ అదేవిధంగా నోట్ ఫైల్ కూడా సిద్ధం చేసి స్వయంగా పిడి టేబుల్ పైకి చేర్చినట్లు తెలుస్తోంది. ఈ ఫైల్ పై ప్రాజెక్టు డైరెక్టర్ సంతకం చేసిన తర్వాత ఆర్డీవో కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది.

**మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రత్యేక చొరవ....**

మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు ప్రత్యేక చొరవ చూపడం వల్లనే గరుడంపల్లి అంగన్వాడి ఆయా కు పదోన్నతి లభించే పరిస్థితి ఏర్పడింది. గడంపల్లి పని చేస్తున్న అంగన్వాడీ టీచర్ బదిలీపై ధర్మవరం పట్టణానికి వెళ్లడంతో అక్కడ అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీ పడింది. నిబంధనల మేరకు పదవ తరగతి పాసై ఉంటే అక్కడి ఆయాకు పదోన్నతి ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో అక్కడ పనిచేస్తున్న ఆయా పదోన్నతికి దరఖాస్తు చేసుకుంది. గత ప్రభుత్వం నుంచి ఈమె పదోన్నతి ఫైలు పెండింగ్ పడుతూ వచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కడ పనిచేస్తున్న సిడిపిఓపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. ఆమె నిబంధనల మేరకు పదోన్నతి ఫైలు పంపిన జిల్లా కార్యాలయంలో పట్టించుకునే దాఖలాలు లేవు. హరీష్ బాబు పూర్తిగా దృష్టి సారించి ఈ ఫైలును ఎక్కడ తొక్కి పెడుతున్నారో తెలుసుకుని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో అసలు విషయం బయటపడింది. చివరికి చేసేదేమీ లేక పదోన్నతి ఇవ్వడానికి జిల్లా కార్యాలయం సన్నద్ధమైనట్లు తెలుస్తోంది.

**క్రెడిట్ కొట్టేయడానికి ఓ అంగన్వాడి టీచర్ ప్రయత్నాలు....**

నేటి దినపత్రిక సూర్యలో పలు కథనాలు రావడంతో మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు ప్రెస్టేజ్ గా తీసుకొని పదోన్నతి రావడానికి తీరు ప్రయత్నాలు చేస్తున్నారు. గరుడంపల్లి ఆయాకు పదోన్నతి విషయంలో అంగన్వాడి టీచర్ తన స్వార్థ చింతనతో , స్థానిక సి డి పి ఓ తో పాటు పిడి పై కూడా అబండాలు వేస్తూ వచ్చారు. అయితే వారి కుతంత్రాలను తొక్కి పెడుతూ తనదైన శైలిలో హరీష్ బాబు చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం పదోన్నతి ఫైలు పిడి కార్యాలయానికి చేరుకుంది. అంగన్వాడి టీచర్ మాత్రం ఆ క్రెడిట్ తనకే దక్కేలా చేసుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అగ్నిమాపక భవనం 40సంవత్సరాల కల

### రూ.2.25కోట్లతో నూతన భవన నిర్మాణం

### అగ్నిమాపక నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని గత 40 సం వత్సరాల నుండి, అగ్ని మాపక భవనం నోచుకో లేదని ఎమ్మెల్యే సురేంద్ర బాబు అన్నారు. పట్టణం లోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో 60 సెంట్లు స్థలంలో 2.25 కోట్ల రూపాయలతో నిర్మాణానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి అనిత దృష్టికి తీసుకుపోగా, వెంటనే స్పందించి అనుమతులు మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలో అగ్నిమాపక భవనం లేకపోవడం బాధాకరమని, నూతన భవనాన్ని 18నెలల వ్యవధిలో పూర్తి చేసి, అగ్నిమాపక సిబ్బందికి అందుబాటులో తెస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు.

## ప్రతి అర్జీదారుని సమస్యకు అధికారులు ఖచ్చితమైన సమాధానం చెప్పాలి

### రాచానుపల్లి పంచాయతీలో ప్రజాదర్బార్ వినతుల స్వీకరణలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సమస్యలపై ప్రభుత్వ కార్యాయాలకు తీసుకువచ్చే ప్రజలకు అధికారులు కచ్చితంగా తగిన సమాధానం చెప్పి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యాక్రమాన్ని మండల అధికారులతో కలసి నిర్వహించారు. ప్రజలు సమస్యల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, ప్రజలు ఫించన్లు, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల నిర్మాణాలు, రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం, భూ సమస్యలపై అర్జీలను ఎమ్మెల్యేకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే గ్రామాలల్లో ప్రజల సమస్యలను స్థానికంగా తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజా దర్భార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు తప్పనిసరిగా అర్జీదారుల పట్ల సానుకూలంగా స్పందించి.సమస్యకు పరిష్కారం చూపాలని, పరిష్కారం కాకపోతే తగిన సమాధానం చెప్పాలని సూచించారు. పంచాయతీ అభివృద్ధికి



తప్పకుండా కృషి చేస్తానని..సిండికేట్ నగర్‌లో స్థల సేకరణ చేసి పార్కు కూడా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.దివాకర్, పీఆర్ ఏఈ శేషయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరికుమర్, వ్యవసాయ శాఖ ఏవో వెంకటకుమర్, టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ బుల్లెట్ రఫి,రాచానుపల్లి ప్రాథమిక సహకార సోసైటి చైర్మన్ పాముురాయి రఘు, ఎంపిటిసి కృష్ణారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**-ముందస్తు సమాచారం తెలియక పెద్దగా తరలిరాని పంచాయతీ ప్రజలు**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాచానుపల్లి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రజా దర్బార్ కార్యక్రమంకు అర్జీదారులు నామమా మత్రంగా తరలివచ్చారు. పంచాయతీలోని ప్రజలకు ఎమ్మెల్యే వస్తున్నారని.. సమస్యలు ఉంటే అర్జీలు తీసుకురావాలని సమాచారాన్ని రెండు,మూడు రోజులు ముందుగానే అటు టిడిపి నాయకులు.. ఇటు సచివాలయ ఉద్యోగుల ద్వారా తెలియజేసి ఉంటే..పెద్ద ఎత్తున అర్జీదారులు తరలివచ్చేవారు. ప్రజా దర్బార్‌లో ప్రజలు కూడా తమ సమస్యలను అర్జీలను ఎమ్మెల్యేకు తెలియజేసేవారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అమిలినేని

### కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల విద్యార్థి విన్నపం మేరకు విద్యాభివృద్ధి కోసం కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తానని జనవరిలో కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పది కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన శుక్రవారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకునేందుకు అవసరమైన కంప్యూటర్ ఉపాధ్యాయుడికి తానే జీతం చెల్లిస్తానని వారు ఉన్నత విద్యను నేర్చుకునేందుకు ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. ఇచ్చిన మాటను పలుసార్లు గుర్తుచేసిన సహాయం చేయని ఈ కాలంలో విద్యార్థులకు ఇచ్చిన మాటను తానే గుర్తు పెట్టుకొని పది కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ని ఏర్పాటు చేయడం పట్ల కళాశాల విద్యార్థులు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపల్ మమత, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, తిప్పేస్వామి కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యత పెంచడానికి పేరెంట్స్ మీటింగ్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** విద్యార్థు లలో నైపుణ్యత పెంచడానికి పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాలు ఉపయో గపడ తాయని కౌన్సిలర్ హుస్సేన్ భాషా పేర్కొన్నారు. పట్టణంలోని 21వ వార్డు టైలర్స్ కాలనీలో ప్రకాశం హైస్కూల్లో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్లో వార్డు కౌన్సిలర్ హుస్సేన్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి, సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉపయోగపడు తుందన్నారు. అలాగే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి విద్య, క్రీడ అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై కమిషనర్ బాలస్వామి సమీక్ష

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో పారిశుద్ధ్యం పై కమిషనర్ బాలస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలపై శానిటేషన్ ఇన్స్పెక్టర్ లకు, శానిటేషన్ సెక్రటరీలకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా అందరూ శానిటేషన్ సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికులు ఉదయం 5.30 గంటల లోపు విధులకు హాజరు కావాలని, అందరూ శానిటేషన్ సెక్రటరీలు వైర్లెస్ సెట్లు కచ్చితంగా ఉపయోగించడంతో పాటు, రెస్పాండ్ కావలసిందిగా ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ, పరిసరాలలో ఉన్నటువంటి చెత్తకుప్పలను 24 గంటల లోపు తొలగించడం, కాలువ కూడికలు తీయడం మరియు దోమల నివారణ కోసం ఫాగయింగ్ లాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపట్టి నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా వీధి కుక్కలకు ఆపరేషన్లు కూడా 1 డివిజన్ నుండి 10 వ డివిజన్ వరకు పూర్తిఅయ్యాయని, దాదాపు 500 కుక్కల వరకు ఆపరేషన్ లు పూర్తి కావడం జరిగిందని తెలియ చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఎస్ ఈ రాజశేఖర్, డిప్యూటీ కమిషనర్ డా.పావని,బి యల్ నరసింహయ్య, స్పెషలాఫీసర్లు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు హాజరయ్యారు.



## మండల వ్యాప్తంగా మెగా పీటీఎం 3.0సమావేశాలు

### మండల విద్యాశాఖ అధికారులు చాపిరి ఎర్రి స్వామి, తిమ్మప్ప

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా 44 ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు చాపిరి ఎర్రి స్వామి, తిమ్మప్ప తెలిపారు. శుక్రవారం చాబాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం 3.0 సమావేశానికి ఎంఈఓ 2 తిమ్మప్ప హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ పుస్తకాల ప్రదర్శన, బడి పిల్లలు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శనను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనా సామాగ్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను వారి తల్లిదండ్రులకు వివరించారు. బడి పిల్లలను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారిని క్రమశిక్షణతో, బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశులు, స్థానిక సర్పంచ్ మల్లెల జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉన్న చెట్ల కొమ్మలను సులువుగా తొలగించే విధంగా 36 లక్షలతో కొనుగోలు చేసిన స్కై లిఫ్ట్ క్రేన్ ను ఉపయోగించకుండా డి 3 కార్యాలయంలో మూలన ఉంచారు. అలాగే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పర్యటించేందుకు లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేసినప్పటికీ వాటికి చిన్నపాటి మరమ్మతులు కూడా చేయించకుండా ఎస్ ఈ కార్యాలయంలో పడవేయడంతో అవి మరింత దుర్భరస్థితికి చేరుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి లక్షలు వ్యయం చేసిన వాహనాలు యంత్రాలను మూలన పడవేయకుండా వాటిని వినియోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 23 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** ధాన్యం సేకరణ 23 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గంలో బొమ్మనహాళ్, కనేకల్ ప్రాంతంలో పండిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరలతో సేకరించడానికి ఏర్పాటు చేశామన్నారు. బొమ్మనహాళ్ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన రైతులతో ముచ్చటిస్తూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఏ సంవత్సరము ఐదు వేల మెట్రిక్ టన్నులకు మించి ధాన్యాన్ని సేకరించిన దాఖలాలు లేవన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరమే దాదాపు 14వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని గత సంవత్సరం సేకరించి రైతులకు సకాలంలో డబ్బులు ఇచ్చామన్నారు. ఈ సంవత్సరం 25 వేల మెట్రిక్ టన్నులకు ఇప్పటికే అనుమతులు తీసుకొచ్చామన్నారు. 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిన తర్వాత అవసరం అనుకుంటే ఇంకా అదనంగా ధాన్యాన్ని సేకరించడానికి అనుమతులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, తక్కువ ధరలకు ఎవరికి ధాన్యాన్ని అమ్ముకో వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వమే ధాన్యాన్ని సేకరించి సకాలంలో డబ్బులు రైతుకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అవకాశాన్ని రాయదుర్గం నియోజకవర్గ రైతు సోదరులందరూ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరాం రెడ్డి, టిడిపి నాయకుడు కేపీ వన్నూరు స్వామి, పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ప్రాంగణ నియామకాలు..

**47 మంది విద్యార్థులు ఎంపిక**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజి నీరింగ్ కళాశాల ప్రాంగ ణంలో డెలిఫి టీవీఎస్ టెక్నాలజీస్ కంపెనీ వారు ప్రాంగణ నియామకాలను జరిపి 47 మంది విద్యార్థులను ఇంటెన్షిప్ కు ఎంపిక చేశారు. వీరికి నెలకు 16,058 రూపాయలుగా వేతనం ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులు మెకానికల్, ఈ.ఈ.ఈ, ఈ.సి.ఈ. బ్రాంచుల వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థు లందరిని డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్, ప్లేస్ మెంట్ ఆచార్య ఆర్. కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి అబినంధించారని జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జె. శ్రీనివాసులు తెలిపారు.

# బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా దగ్గుపాటి సౌభాగ్య

**జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ చేతులమీదుగా నియామక పత్రం**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళ సాధికారతకు కృషి చేస్తానని, భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం పార్టీ ఆశయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి మహిళా అభ్యుదయ దిశగా పనిచేస్తానని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య తెలిపారు. శుక్రవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో దగ్గుపాటి సౌభాగ్య బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆమె నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ పార్టీ పెద్దలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తానని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాధవ్, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, పార్లమెంట్ సభ్యురాలు, మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో విస్తృతం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

**విద్యార్థులు నైపుణ్యం పొందడమే**

# ప్రభుత్వ లక్ష్యం

**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు ఉన్నాయి**

**580 మార్కులు సాధిస్తే నారా లోకేష్ దగ్గరకు తీసుకెళ్తా**

**ప్రభుత్వ బడుల్లో 580 పైగా మార్కు సాధించిన విద్యార్థులను విమానంలో విహారయాత్ర తీసుకెళ్తా**

**మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు రావడం నా అదృష్టం - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మరింత నైపుణ్యాన్ని పొందాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. పట్టణంలోని కేజీ విబి పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా టీచర్స్ మీటింగ్కు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు ఉన్నాయని, విద్యార్థులు 580పైగా మార్పులు సాధిస్తే మంత్రి నారా లోకేష్ దగ్గరకు తీసుకెళ్తానని, ఎక్కువ శాతం మార్కులు సాధించిన విద్యార్థులను, విమానంలో విహారయాత్రకు తానే తీసుకెళ్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, విద్యార్థులకు నైపుణ్య విద్యను అందించడానికి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంకు సన్న బియ్యాన్ని అందించిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి నీకున్న నైపుణ్యాన్ని ఈ మూడు నెలల్లో రాబోయే పబ్లిక్ పరీక్షల్లో 580 పైగా మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే సురేంద్రబాబు మమేకమై, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్క్రబ్ టైఫస్ భయం భయం...

**భయంతో ఆసుపత్రికి చేరుతున్న యువత**

**అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం**

**భయాందోళన చెందుతున్న యువత**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో స్క్రబ్ టైఫస్ భయం పెద్ద ఎత్తున కనిపిస్తోంది. రెండు రోజుల క్రితం ఓ చిన్న కాగితంలో 20 ఏళ్ల యువకుడు చిన్నపాటి పురుగును తీసుకువచ్చి తనను ఈ పురుగు కాటు వేసిందని ఇది స్క్రబ్ టైఫాస్ అని అనుమానం కలుగుతోంది అని భయాందోళనకు గురయ్యాడు. అతని మాటలు విని వైద్యుడు నిశితంగా పరిశీలించిన అనంతరం దీనికి ఎలాంటి భయం చందాల్సిన అవసరం లేదని ఇది స్క్రబ్ టైఫస్ పురుగు కాదని సమాధానం అందించారు. దీంతో సదరు యువకుడు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి ఘటనలు రోజుకు పదుల సంఖ్యలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పాటు ఇతర ప్రాంతాలలోని వైద్యశాలలకు చేరుతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళన జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోషల్ మీడియా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వస్తున్న అనేక భయాందోళనకు గురి చేసే అంశాలను నిశితంగా పరిశీలిస్తున్న యువత తీవ్ర ఉద్విక్తతకు లోనవుతున్నారు. ఇందులో భాగంగా అనేకమంది కేవలం భయంతోనే ఏదైనా చిన్నపాటి పురుగు వారిపై దాడి చేసిన లేదా కుట్టిన దద్దుర్లు వచ్చాయి అంటే చాలు తీవ్ర ఆందోళన ను వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలలో నెలకొని ఉన్న భయాందోళనలను దూరం చేసేందుకు అవగాహన కల్పించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్న కారణంగా ఇలా ప్రజలలో పెద్ద ఎత్తున భయాందోళనలు మొదలవుతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు నివృత్తి చేయాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ త పాటు సంబంధిత అధికారుల పై ఎంతో ఉందని దీనిపై ప్రత్యేక చొరవ చూపి జిల్లాలోని ప్రజలను అప్రమత్తం చేయాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే

**మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ వాటి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని కర్నూల్ రోడ్డు నందుగల ఏపీ మోడల్ స్కూల్ కు శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విచ్చేసిన వారికి పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమారి పాఠశాల కమిటీ చైర్మన్ పవన్ యాదవ్ పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ అభివృద్ధి భాగంలో ప్రహరీ గోడ నిర్మాణాలకు భూమి పూజను చేశారు. హాస్టల్ మరమ్మతులకు శంకుస్థాపనను అనంతరం ఎమ్మెల్యే మోడల్ స్కూల్ అభివృద్ధి కొరకు రూ.11లక్షలు అదేవిధంగా హాస్టల్ మరమ్మత్తులు కొరకు ఈ రూ.15లక్షలు నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి మన లోకేష్ అనునిత్యం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలహీన వర్గాలకు చెందిన పెద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలలో మౌలిక వసతులు పాఠ్యపుస్తకాలు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని ఆయన పేర్కొన్నారు ఎందుకంటే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సదుపాయాలు తీసుకొస్తుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ వారి తల్లిదండ్రుల ఖాతాల్లోకి నగదును జమ చేసిన ఘనత ఒక చంద్రబాబునాయుడు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పిఎం శ్రీ కింద ఏపీ మోడల్ స్కూల్ గుత్తి ఎంపిక కావడం చాలా సంతోషకరమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీన, సర్పంచ్ లింగమయ్య, రమేష్, రాజా, మండల కన్వీనర్ లక్ష్మీరంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి అల్లా సాంబశివ యాదవ్, కిష్టయ్య పిల్లే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం

**ప్రతి ఒక్క తల్లిదండ్రులు గురువులతో పాటుగా విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : ఎంపీడీవో, టిడిపి నాయకులు**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలనందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3. %ా% కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొని ఎస్ ఓ నాగరత్న బాయి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ 3. %ా% ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృద్భావ మంచి వాతావరణం ఏర్పాటుతో వారి తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా స్థాయి, ఆరోగ్యం, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఏ విధమైన స్థాయిలో ఉన్నారని అవగాహన కల్పించడం కోసం. మన కూటమి ప్రభుత్వం పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించి, అలాగే పుస్తకాలు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్, షూ, యూనిఫాం, పుస్తకాలు, బ్యాగ్ తదితర వాటిని విద్యార్థులకు అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం మంచి నాణ్యమైన, రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుతో, సన్న బియ్యంతో అందించడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు పెద్ద పీట వేసి, పాఠశాలలలో అనేక సదుపాయాలు, సంక్షరణలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లలు చదువుపై బాగా దృష్టి పెట్టి వృద్ధిలోకి రావాలని, మీకేమైనా సమస్యలుంటే మాకు తెలిపితే ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో సమస్యలు తీరుస్తామన్నారు. అనంతరం విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అనంతరం నాయకులు, అధికారులు, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు, కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.






# ఫోటోల పిచ్చి లేని నాయకుడు చంద్రబాబు

**విద్యార్థుల భవితే మా లక్ష్యం**
**పిల్లలకు మంచి చదువు,నాణ్యమైన చదువు అందిస్తున్నాం**
**కార్పొరేట్ స్కూల్స్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధనాలు**
**తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మంత్రి సవిత**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులు, నేటి విద్యార్థులే రేపటి యువత అని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం సోమందేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సవితకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద 1 కోటి 20 లక్షల తో నిర్మించిన ఆడిటోరియంను మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చదివిస్తున్న ప్రతి తల్లిదండ్రికి ధన్యవాదాలు,అదే విధంగా కార్పొరేట్ పాఠశా లలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉందని, అవార్డులు పొంది, మంచి నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయుల చేత పిల్లలకు విద్యాబోధన చేయిస్తున్నాం అన్నారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలు ఎన్నో చేస్తున్నామని,ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచియూనిఫారం,షూస్,సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో ఉన్న బ్యాగ్ అందించామని,పిల్లలు బాగుండాలని వారు తినే ఆహారం బాగుం డాలని యువగలం అధినేత,విద్యాశాఖ మంత్రి నారలోకేష్ సూపర్ ఫైన్ రైస్ ప్రవేశపెట్టి,పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మా నాయకుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఫోటోల పిచ్చి లేదని,పిల్లల స్కూల్ బ్యాగు పై రాజకీయ నాయకుల ఫొటోలు కాకుండా, సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో ముద్రించడం జరిగిందన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లల చదువు పై దృష్టి పెట్టాలని,వారికి ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు.ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివి మీ గ్రామానికి, మీ తల్లి దండ్రులకు, పాఠశా లలకు పేరు తేవాలని, ప్రతి విద్యార్థి యోగా, వ్యాయామం,శారీరక ఆటలు ఆడాలని, మొబైల్స్ వాడటం తగ్గించి, మీ తల్లి దండ్రుల కష్టం, ఉపాధ్యాయుల శ్రమను గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్,కన్వీనర్ నడింపల్లి వెంకటేష్, రాష్ట్ర ఉప్పరసగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ,రాష్ట్ర బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ, మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, ఏపీసి జయరాజ్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంఈఓ ఆంజనేయులు నాయక్, హెచ్ ఎం రామాంజినేయులు, ఈఓఆర్డి ప్రేమ కుమార్, చల్లపల్లి రామకృష్ణ,చాకార్లపల్లి శ్రీరాములు,సంజీవ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి,హరికృష్ణ, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు కిష్టప్ప, మహేంద్ర, డాక్టర్ సోమశేఖర్, అగిసెట్టి రమణ,మగేచెరువు సర్పంచ్ నరసింహ, అనసూయ,జనసేన కన్వీనర్ జాబివుల్ల, జనసేన సుమిత్ర గంగాధర్ రాయల్, మండల కార్యదర్శి శివశంకర్ యాదవ్, కోతుల మూర్తి, పూజారి శంకర్, జనసేన వరలక్ష్మి రామాంజి,మహిళ నాయకురాళ్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ డే



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా అధికారులు నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన పాఠశాలల అభివృద్ధి విద్య మౌలిక సదుపాయాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్ష సమావేశాల లో తెలుసుకొని పాఠశాల అభివృద్ధికి సహకరించినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు సాగుతుందన్నారు. నల్లమాడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లమాడ, గిరిజన ఆశ్రమ పాఠశాల దొన్నికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుటాలపల్లి ప్రాథమిక పాఠశాల, బొగ్గలపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సంబంధించిన ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో తహసి ల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ ఎంపీడీవో గంధం శ్రీనివాసులు, ఎంఈఓ లు వేమ నారాయణ, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటోరియంను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవిత




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఎస్ఎల్ ఎపి కంపెనీ వారు సిఎస్ఆర్ రూ. 1.20 కోట్లతో నూతనం గా నిర్మించిన ఆడిటోరియం ప్రాంగణాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ప్రారంభిం చారు. అంతకుముందు మంత్రి రాక సందర్భంగా కంపెనీ ప్రతినిధులు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మంత్రి శిలాఫల కాని సైతం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనందరావు, పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.





# ఘనంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్.. వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం

**రైతుల సంక్షేమం బాధ్యత గా పని చేయండి**
**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అనసూయమ్మ, వైస్ చైర్మన్ గా కొమ్మినేని గంగయ్య నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లచే కార్యదర్శి శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు, జనసేన, బిజెపి నాయకులు హాజరయ్యారు. మొదటగా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి చైర్మన్, వైస్ చైర్మన్లు వేరువేరుగా ర్యాలీలు నిర్వహిస్తూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చేరుకోవడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ రైతుల సంక్షేమానికి, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి, కృషి చేయాలని సూచించారు. అంతే కాకుండా పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ల తో పాటు కూటమి నాయకులు గజమాల చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ , జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం అహుడ చైర్మన్ టిసి వరుణ్, కడప జనసేన అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, కదిరి జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్, సీనియర్ నాయకులు శివశంకర్, బెంగళూరు శ్రీనివాసులు, తలుపుల గంగాధర్, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, బహవుద్దీన్, చింత శరత్ కుమార్ రెడ్డి తోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వమిత్ర ఓనర్ షిప్ గుర్తింపు కార్డులపై గ్రామసభ




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలములో మన్నిల గ్రామ పంచాయితీలో స్వమిత్ర ఓనర్ షిప్ గుర్తింపు కార్డుల జారీ పై గ్రామ ప్రజలకు అవగాహన గ్రామసభను గ్రామ సర్పంచ్ ఏ త్రిలోక్ నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు హాజరై పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న ప్రజల ఇళ్లకు .. స్వమిత్ర ఓనర్షిప్ గుర్తింపు కార్డులు ప్రభుత్వం జారీ చేస్తుందని, ఈ కార్డులు పొందడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని హక్కులు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి హేమావతి , ఇంజనీరింగ్ అసిస్టెంట్,పాలక వర్గ సభ్యులు,గ్రామ పెద్దలు చల్లా వెంకట నాయుడు, షేక్షా వలి, సిపిఎం నాయకులురామాంజనేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, తల్లితండ్రులు సమన్వయంతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు: కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పండుగ వాతావరణం లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్**



**లేపాక్షి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తోంది మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎన్ఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు, మొదట ఉపాధ్యాయులు ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు ఆ తర్వాత ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పరిశీలించారు విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రదర్శనలను చూసి ఆయన అభినందించారు, విద్యార్థులకు వస్తున్న మార్కులను కూడా తల్లితండ్రులు పరిశీలిస్తున్నారా లేదా అని కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు, మొబైల్లో లీప్ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్నారా అని కూడా తల్లితండ్రులతో అడిగారు , హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ఉపయోగం గురించి తల్లిదండ్రులకు వివరించారు, ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు రావాలంటే ఉపాధ్యాయులు, తల్లితండ్రుల సమన్వయంతోనే వస్తుందని పేర్కొన్నారు , జిల్లావ్యాప్తంగా 2553 ప్రభుత్వ పాఠశాలల్లో 2.65 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని వీరందరికీ 12, 500 మంది ఉపాధ్యాయులు , 672 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ బోధన చేస్తున్నారని తెలిపారు పండుగ వాతావరణం లో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3.0 కార్యక్రమం జరిగిందన్నారు , అదేవిధంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు , ఆరో తరగతి నుంచి పదోతరగతి వరకు విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన ముచ్చటించడం జరిగింది.

**బాల్య వివాహాలను అరికట్టుదాం:** జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కడ జరగకూడదని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు, బాల్యవివాహాల నివారణ అవగాహన నిమిత్తం వందరోజుల కార్యక్రమం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు, అమ్మాయిలు ఉన్నత చదువుతోపాటు, ఆటలు, పాటలలో కూడా రాణించాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ఆయన అభినందిస్తూ మెడల్స్ ను బహుకరించడం జరిగింది, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి, ఎస్ఎంసి చైర్మన్, సోము, ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహమూర్తి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంజెపిపి కళాశాలలో పిటీఎం కార్యక్రమం



**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలం లో ఎం జె పి పి ఉమెన్స్ పాఠశాల యందు ప్రిన్సిపల్ వరలక్ష్మి ఆధ్వర్యంలో మెగా పెటీఎం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు టిటిడి మెంబర్ ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించాలి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి మంచి క్రమశిక్షణతో ఉండాలి విద్యార్థు లకు చెప్పారు ఈ పెటీఎం కార్యక్రమానికి ఎం జె పి పి ఉమెన్స్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

ప్రజా దర్బార్ కు అర్జీలతో అధిక సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు

ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం.. పరిటాల శ్రీరామ్



ధర్మవరం రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్లోగల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు అర్జీలు ఇవ్వడానికి తరలివచ్చారు. అత్యధికంగా ఇంటి స్థలం, ఇల్లు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు కావాలని మహిళలు అర్జీలను పరిటాల శ్రీరామ్ కు అందజేశారు. మరి కొంతమంది కరెంటు సమస్యలను, అదేవిధంగా టిడ్కో ఇళ్లపై ఆర్జీలను సమర్పించారు. సమస్యలన్నింటిని విన్న పరిటాల శ్రీరామ్ సమస్యలన్నింటికీ అధికారుల ద్వారా పరిష్కారం చూపుతామని అర్జీదారులకు తెలియజేశారు. వార్డులలో మురికి కాలువలపై స్లాబ్స్ పాడైపోయాయని వాటి స్థానంలో కొత్త స్లాబ్స్ వేయాలని తెదేపా నాయకులు కోరారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ తక్షణమే సంబంధిత మున్సిపల్ డి ఈ వీరేష్ తో మాట్లాడి పాడైపోయిన స్లాబ్స్ స్థానంలో కొత్త స్లాబ్స్ ను వేయాలని అధికారులను కోరారు. పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, మహేష్ చౌదరి , రాళ్ల పల్లి షరీఫ్, పరిసే సుధాకర్, సందా రాఘవ, ఫణి కుమార్ పురుషోత్తం గౌడ్, చంద్రమోహన్ బాబు,చిన్నా యాదవ్ , కొత్తపేట ఆది, జింక పురుషోత్తం తదితరలు పాల్గొన్నారు.

## మోట్లమర్రి కేజీబీవీలో మెగాపీటీఎం నిర్వహణ



**పాఠశాలతల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుంది**
**- హరీష్ బాబు**

ధర్మవరం, మేజర్ న్యూస్ మండల పరిధిలోని మోట్లమర్రి కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల జీవిత నిర్మాణంలో మొదటి గురువులు తల్లిదండ్రులే. పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి కుటుంబ వాతావరణం, తల్లిదండ్రుల శ్రద్ధ, ఉపాధ్యాయుల మార్గదర్శకత అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని, ప్రభుత్వ పాఠశాలలను రూపాంతరం చేయడానికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు మేలుకై తల్లిదండ్రులు నియమితంగా ఇలాంటి సమావేశాలకు హాజరై, ఉపాధ్యాయుల సూచనలను గౌరవించి, ఇంట్లో పిల్లలకు ఒక చదువు వాతావరణం సృష్టిస్తే, విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగడం ఖాయం అని హరీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ- 2 గోపాల్ నాయక్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, పేరెంట్స్ మీటింగ్ కమిటీ చైర్మన్ యాస్మిన్, పంచాయతీ సెక్రెటరీ మురళి, బిజెపి మండల కన్వీనర్ చంద్ర, అంగజాల రాజు, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ సమయమైన ఇష్ట పడి చదవాలి



తాడిమరి మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్ విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని శ్రీ ముంటిమడుగు హనుమంతయ్య శక్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) యందు తహసీల్దార్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మెగా పీటీఎంను నిర్వహించారు.పిన్నదరి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ యందు మండల అగ్రికల్చర్ అధికారి శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పిన్నదరి, దాడితోట, ఎం. అగ్రహారం, నిడిగల్లు, నాసింపల్లి, పెద్దకోట్ల, చిల్ల కొండయ్య పల్లి వంటి అనేక పాఠశాలల్లో కూడా మెగా పీటీఎం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు కస్తూర్బా బాలికల విద్యాలయం :మండల కేంద్రంలోని శ్రీ కస్తూర్బా బాలికల విద్యాలయంలోనూ మెగా పీటీఎంను ఘనంగా నిర్వహించారు.ఈ మెగా పీటీఎం కార్యక్రమాలలో డీడబ్ల్యూఏఎం పీడీ విజయేంద్ర ప్రసాద్, మండల పరిషత్ అధికారి వెంకట రంగారావు, కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపాల్ వాణిశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు చదువు, క్రమశిక్షణపై పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలుచోట్ల విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్, ఆర్ట్ వర్క్, ప్రాజెక్ట్ ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## శ్రీ మారెమ్మ దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో గోశాల ప్రారంభం

**ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్**
**శేషిభూషన్ మాజీ యంపిపి విద్యాధరణి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారి పల్లిలో వెలసిన మారెమ్మ దేవాలయం పూజారి దేవరాజ్ స్వామి ఔదార్యంతో స్థానిక గ్రామస్తుల సహకారంతో "గోశాల" ఏర్పాటు చేశారు. గోశాల ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని జిల్లా బీజేపీ అధ్యక్షులు జిఎం శేఖర్ తెలిపారు. అలాగే మానవుని నిత్య జీవితంలో పశుసంపదకు ఎంత ప్రాధాన్యత ఉందో మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు మనిషికి సేవ చేస్తూ ఆవు మరణిస్తుంది, అలాంటి ఆవుల యొక్క సంఖ్య రోజు రోజుకు తరిగి పోతుందన్నారు. వాటిని కాపాడుకోవడం మానవుని యొక్క ప్రథమ కర్తవ్యం కావాలని ఈ కార్యక్రమానికి వచ్చిన స్వామీజీలు అతిథులు పెద్దలు అందరూ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు మఠాధిపతులు స్వామీజీలు, బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ శేఖర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్, గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే.పార్థసారథి, అల్లుడు శశి భూషణ్ పటేల్, ఏపీ లేపాక్షి హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ , మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, నీలకంఠ రెడ్డి, నరేంద్ర రాయల్, బొట్టు శ్రీనివాసులు, కార్తీక్, మణిశేఖర్ రెడ్డి, లక్ష్మి నరసు, ఋషబ దేవుడు, నరేష్ కుమార్, స్థానిక నాయకులు అనుమోలు హరి, బిజెపి మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పులేరు హరి, డాక్టర్ రామయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అండగా నిలిచిన మంత్రి

**- పబ్లిక్ పరీక్షల ఫీజు కింద రూ.2,60,875 చెల్లింపు**
**-మంత్రి సత్య కుమార్ కు అభినందనల వెల్లువ**



శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: పేద విద్యార్థులపట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రేమాభిమానాన్ని కనబరిచారు. తాను ప్రాతినిథ్యం వహించే శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది. పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజును తానే స్వయంగా చెల్లించారు. ఒక్కొక్క విద్యార్థి రూ.125 చొప్పున ఫీజును విద్యా శాఖకు చెల్లించాలి. దీని ప్రకారం రూ.2,60,875 మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా విద్యా శాఖ అధికారి కిష్టప్ప ద్వారా చెల్లించారు..బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లోని 41 ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి 2,087 మంది పదో తరగతి చదువుతున్నారు త్వరలో పబ్లిక్ పరీక్షలు రాయ బోతున్న విద్యార్థుల ఫీజును వారికి ప్రోత్సాహకరంగా, ప్రేరణగా ఉండేందుకు మంత్రి చిరు ప్రయత్నంచేశారని సన్నిహితులు తెలిపారు. లబ్ధిపొందిన వారిలో 1,096 మంది బాలికలు ఉన్నారు.

**మంత్రికి అభినందనల వెల్లువ..**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ పేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో వారికి తమ వంతు సహకారం అందించడంలో భాగంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలోనీ విద్యార్థులందరికీ పదో తరగతి పరీక్ష ఫీజు తానే చెల్లించారు. దీంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రిని అభినందనలతో ముంచెత్తారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్స్ వితరణ.

**-ప్రైవేటు పాఠశాలలు వద్దు.... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు.**
**-దాత చిన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, వార్డు బిజెపి ఇన్చార్జ్ జూటూరి వెంకటేష్.**



**ధర్మవరం టౌన్ , మేజర్. న్యూస్** పట్టణంలోని పదో వార్డ్ లో మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల నందు దాత చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ సహకారంతో పాఠశాలలోని విద్యార్థుల కోసం 60 భోజనం ప్లేట్స్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల సమావేశంలో దాత చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల చేత మంచి బోధన, విద్యార్థుల కు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు, ఉత్తమ క్రీడలతో పాటు విద్యార్థుల భవిష్యత్ బాగుండాలి అని విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు ఇన్చార్జ్ జూటూరు వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్...




**రామగిరి మేజర్ న్యూస్:** విద్య కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అని రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రామగిరి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు . మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి, కస్తూరిబాగాంధీ ఎస్ఓ సౌమ్య లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల టిడిపి నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఈ మహత్తర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల వసతులు మరియు విద్యార్థుల ప్రగతిని గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, టిడిపి ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలు, గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్, గుర్రం శ్రీనివాసులు, కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు, పూజారి అక్కులప్ప, సింగిల్ విండో డైరెక్టర్ వై నాగరాజు ,పేరూరు సుబ్బు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు టన్నుల బియ్యం పట్టివేత

**కేసు నమోదు చేసిన రెవెన్యూ అధికారులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుడ్ షెడ్ కొట్టాల వద్ద గుడ్లురికి పోయే దారిలో ఒక బోలోరో వాహనం ఆటోలో 4 టన్నుల స్టోర్ బియ్యం తరలిస్తుండగా, ఆర్ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు సాకే హరి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి నాగార్జున తదితరులు అడ్డుకొని సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు అందించారు. సి ఎస్ డి టి చెన్నకేశవ నాయుడు ఘటన స్థలానికి చేరుకొని నాలుగు టన్నుల స్టోర్ బియ్యమును, రెండు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. తదుపరి విద్యార్థి సంఘం నాయకులను ఎమ్మార్వో అధికారులు అభినందించారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో నలుగురు అరెస్టు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్టు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 8వ తేదీ బుక్కపట్నం మండలంలోని మారాల డ్యామ్ నందు గుర్తుతెలియని వ్యక్తి శవం లభించిందని, గుర్తు తెలియని వ్యక్తి యొక్క మృతి కేసును పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా గుర్తు తెలియని వ్యక్తి యొక్క మృతి హత్యగా తేలిందన్నారు. నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామనోళ్ళ రామప్ప భార్య గంగాభవాని వంకర కుంట గ్రామానికి చెందిన వడ్డే గంగాద్రితో వివాహేతర సంబంధం పెట్టుకొని భర్త రామప్పను చంపివేయాలని గంగాద్రిని కోరిందన్నారు. గంగాద్రి వంకరకుంట గ్రామానికి చెందిన విష్ణు తో పాటు సుదర్శన్ ల ద్వారా జులై 27వ తేదీ తలపై




ఇటుకలతో కొట్టి హత్య చేశారన్నారు. బుక్కపట్నం మండలంలోని మారాల్ డ్యాం లోకి తీసుకువెళ్లి సంచిలో మూటగట్టిన రామప్ప మృతదేహాన్ని పడవేశారన్నారు. వారం రోజుల తర్వాత మృతదేహం నీటిలో బయటపడగా గుర్తు తెలియని మృతదేహంగా భావించిన పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి మృతుడు రామప్ప భార్య గంగాభవాని తోపాటు మరో ముగ్గురుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముద్దాయిలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, ఎస్సై కృష్ణమూర్తి లను ఎస్పీ అభినందించారు.

## హిందూ..ముస్లిం భాయి భాయి

### అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం సోదరులు



**సోమందేపల్లి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు గంగపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సోమందేపల్లి మండల ముస్లిం మైనార్టీ సోదరులు అయ్యప్పలకు అన్నదానం చేశారు. శుక్రవారం నమాజ్ తరువాత మారుతీ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ముస్లిం మైనార్టీ సోదరులు, ఈ సంద ర్భంగా గురు స్వాములు, అయ్యప్ప స్వాములు ముస్లిం మైనార్టీ సోదరులు గంగ పూజ సందర్భంగా అన్నదానం చేయడం గొప్ప కార్యం అని, హిందూ ముస్లిం భాయి భాయి అనడానికి ఇదే నిదర్శనమన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులకు గురుస్వాములు, అయ్యప్పస్వాములు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత అధికారులు ఆదేశాలు మెగా టీచర్స్ పేరెంట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ రాజశేఖర్ విచ్చేశారు. ఎంఈఓ తిరుపాల్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థినీలు తయారుచేసిన నమూనాలను ఆయన పరిశీలించి విద్యార్థి నీలును అభినందించారు. రాష్ట్ర ప్రభు త్వం విద్యావృద్ధికి విప్లమాత్మక మార్పులు చేపట్టి పేదవానికి అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులను మంచి బాటలో నడిచి వారి భవిష్యత్తుకు అండగా ఉండాలన్నారు. సర్పంచ్ పంచరత్నమ్మ తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు వాదలపల్లి షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న నవోదయ మోడల్ పరీక్ష

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏ ఎల్ ఎం నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 13న జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్ష లో దృష్టిలో ఉంచుకొని, ఈనెల 7న మాదిరి పరీక్షను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ రమేష్ తెలిపారు. ఆదివారం ఉదయం ఈ ప్రవేశ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని, జిల్లావ్యాప్తంగా నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నవచ్చని ఆయన తెలిపారు. కేఎల్ఎన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదిరి ప్రవేశ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9398 629919, 7981917602 సంప్రదించవచ్చన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదువుకొని మీబంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని స్థానిక కస్తూరిబా ప్రిన్సి పాల్ రహీన తెలిపా రు. శుక్రవారం స్థానిక కేజీబీవీ ఆవరణంలో తల్లిదండ్రుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నవయసులోనే విద్యను అభ్యసించి ఒక స్థాయికి చేరుకున్నప్పుడే తమ కాళ్ళ మీద తాము నడుచుకుంటారని సూచించారు. అంతే కాకుండా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా వారిపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పార్థసారథి, ఎంఈఓ గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఎల్. నాగేంద్ర




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** నాయి బ్రాహ్మణ సమాజంలో సామాన్య కుటుంబంలో జన్మించి భారతీయ జనతా పార్టీ సామాన్య కార్యకర్త నుంచి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఎల్ నాగేంద్ర విజయవంతంగా ఒక పర్యాయం పనిచేశారు. నాగేంద్ర అందించిన సేవలను గుర్తించి బిజెపి రాష్ట్ర, జిల్లా పార్టీ రెండోసారి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ.. జిల్లా పార్టీకి ధన్యవాదాలు తెలుపుతూ.. బీసీల అభ్యున్నతకై నిత్యం పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన బిజెపి పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నాగేంద్ర పేర్కొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం.




పామిడి మేజర్ న్యూస్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శుక్రవారం ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధికారి తేజోష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, ఎంపీడీవో తేజోష్ణలు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యతలు కర్తవ్యాలు గూర్చి క్షుణ్ణంగా వివరించారు. అలాగే విద్యార్థులు తమ అమూల్యమైన కాలాన్ని వృధా చేయకుండా చదువు పైనే పట్టుదల దీక్ష కలిగి ఉండాలన్నారు. చెడు సావాసం చేయకుండా తమ జీవిత భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని విద్యాభ్యాసం అంతా కష్టపడితే తదుపరి జీవితమంతా సుఖపడుతారని, సమాజంలో ప్రత్యేక గౌరవ ప్రతిష్టలు ఇమిడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అక్కులన్న, నారాయణరెడ్డి, గోపి రాధా శాంత ఆనంత రాజ్యలక్ష్మి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట నివాళులు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని చైర్మన్ స్ట్రీట్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ టీచర్ కటికల వెంకటరమణప్ప(92)శుక్రవారం రాత్రి అకాల మరణంచెందారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈయన ఉపాధ్యాయ వృత్తిలో నల్లమాడ జెడ్పి ఉన్నత పాఠశాలలో మొట్టమొదటి ఉపాధ్యాయుడుగా, రెడ్డిపల్లి, ఓడిసి, పాఠశాలలో పనిచేశారు. ఈయన దగ్గర మాజీ ఎమ్మెల్యే టీడీ నాగరాజు రెడ్డి, ఎస్కేయు మాజీ వైస్ ఛాన్సలర్ రామకృ ష్ణారెడ్డి లాంటివారు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు. నాయకులు నివాళులర్పించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**పెద్దవడుగూరు, మేజర్ న్యూస్:** ప్రజలకు మేరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దవడుగూరు మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఒక కోటి 86 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని వైద్యాధికారులతో కలిసి ఎమ్మెల్యే జేసీ ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సంరక్షణ గా కూటమి ప్రభుత్వం ముందుకెళుందని అన్నారు. మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల ను కోరారు. అలాగే తనవంత సహకారంతో సొంత నిధులు వెచ్చించి అంబులెన్స్ ని ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల, జడ్పీ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న రాయితీ దాణా ను పశువైద్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైద్య అధికారి పుష్పలత, సునీత ఎమ్మార్వో ఉషారాణి, ఎంపీడీవో బారెన్ సాహెబ్, టిడిపి కార్యకర్తలు మండల కన్వీనర్ నాగేష్ రెడ్డి, దివాకర్ రెడ్డి బాలచంద్రారెడ్డి చిరంజీవి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్ వినతుల్లో సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం

### తహశీల్దార్ విజయ కుమారి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరిస్తామని తహసిల్దార్ విజయకుమారి అన్నారు . మండల పరిదిలోని హంపాపురం గ్రామంలో పలు సమస్యలపై సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పై శుక్రవారం తాసిల్దార్ విజయకుమారి, ఆర్ ఐ కరుణాకర్ ఆధ్వర్యంలో హంపాపురంలో విచా రణ జరిపారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఉన్నతాధికారుల ఆదేశాలతో సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆమె తెలిపారు పిజిఆర్ఎస్ వినతులపై విచారణ జరిపి నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వో శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్ మాంటిసోరీ స్కూలుకు అవార్డులు




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు లోని మాంటెస్సోరి స్కూల్కు ఎడ్యుకేషన్ టుడే నిర్వహించిన ఇండియా స్కూల్ మెరిట్ అవార్డ్స్ 2025లో స్టేట్ బోర్డ్ సిటీ వైజ్ విభాగంలో గుంటకల్లో నెం.1 ర్యాంక్ లభించింది. బెంగళూరులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును మాంటెస్సోరి స్కూల్ కారెస్పాండెంట్ నాగార్జున కర్ణాటకం, ఎడ్యుకేషన్ టుడే ఎండీ శ్రీ అనిల్ శర్మ చేతుల మీదుగా స్వీకరించారు. తక్కువ ఫీజుతో ఉన్నత ప్రమాణాల విద్య అందిస్తున్నందుకు ఈ గౌరవం దక్కిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రీ-ప్రైమరీ విభాగమైన పెంగ్విన్ మాంటెస్సోరి పాఠశాలకు ఆంధ్రప్రదేశ్లో నెం.1 ర్యాంక్, ఇండియాలో నెం.4 ర్యాంక్ లభించిందని పేర్కొన్నారు. ఇది పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషికి ప్రతిఫలం వల్లే దక్కిందని అన్నారు.

## మోడల్ స్కూల్ వార్డెన్ వినోద రాజీనామా

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక పీఎం శ్రీ మోడల్ స్కూల్లో బాలికల హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్న వినోద తన ఉద్యోగానికి రాజీనామా రాసి ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ విజయకుమారి తెలిపారు. వినోద రాబోవు డీఎస్సీ 2026, టెట్ పరీక్ష కోసం మరియు టీచర్ ఉద్యోగం కోసం కోచింగ్ తీసుకోవడానికి తన విధులకు స్వస్తి పలికి ఉద్యోగం నుంచి తప్పుకుంటున్నట్లు రాజీనామా పత్రం లో పేర్కొన్నారు. ఆమె నుండి రాజీనామా పత్రాన్ని తీసుకొని ఆమోదిస్తూ ఉన్నతాధికారులకు నివేదికలను పంపించినట్లు ప్రిన్సిపాల్ విజయ్ కుమారి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మెగా పిటిఎం 3.0 సమావేశం.

**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ నిర్వహించిన మెగా పిటిఎం 3.0 పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాల,ఎంజీఎం ఉన్నత పాఠశాల, దుర్గాబాయి దేశముఖ మున్సిపల్ పాఠశాల ల్లో ఘనంగా నిర్వహించారు. దాదాపు 250 మంది తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ హాజరై విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వం విద్యాశాఖ పై కనపరుస్తున్నటువంటి శ్రద్ధను పేద విద్యార్థుల శ్రేయస్సు కోసం పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం



చేపట్టిన వివిధ పథకాలను ఆయన తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల ప్రగతిని సూచించే అసెస్మెంట్ పుస్తకాన్ని ప్రగతి నివేదికను విద్యార్థుల తల్లిదండ్రులకు చూపించి వివరించారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ. రాజగోపాల్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ విద్యాసాగర్ ,టిడిపి నాయకులు డైమండ్ బాబా, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, ప్రధానోపాధ్యాయులు పెన్నోబలం, పాఠశాల యాజమాన్య కమిటీఅధ్యక్షురాలు షేక్ మాలిన, ఉపాధ్యక్షుడు మురళీధర్, వార్డ్ కౌన్సిలర్ అయూబ్, పూర్వ విద్యార్థులు , పాఠశాల బోధన బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసింది**
**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**
**ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**



**ఆత్మకూరు/ అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ఆత్మకూరు మండల కేంద్రంలోని పీఎంశ్రీ పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.%ూ% కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు మేళతాలలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, ఆర్.ఓ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో మొక్కను నాటి నీరు పోశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు తయారు చేసిన గుడారం మరియు షూ రాక్, తాళ్లతో వేసే వివిధ ముడులను పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన సైన్సు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ నమూనాలను పరిశీలించడం జరిగింది. లైబ్రరీ పరిశీలించారు. అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపనతో మెగా పిటిఎం 3.%ూ% కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ 3.%ూ% ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృద్భావ మంచి వాతావరణం ఏర్పాటుతో వారి తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా స్థాయి, ఆరోగ్యం, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఏ విధమైన స్థాయిలో ఉన్నారని అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. తాను పాఠశాలలో చదువుతున్న సమయంలో మా అమ్మ ప్రతి రోజు ఒక గంట నేను ఎం చదువుతున్ననో చూసుకునేది.. మా అమ్మ చూపించిన శ్రద్ధ వల్ల నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పలు ప్రశ్నలు, సందేహాలను అడగగా, జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి హేమలత మాట్లాడుతూ విద్యతోనే జీవితం బాగుంటుందని, బాగా చదువుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉందని అన్నారు. పిల్లలు పలు పద్యాలను తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆలపించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాఠశాల హెచ్ఎం ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మీదేవి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బొమ్మయ్య, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపిపి హేమలత, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ, ఎంపిడిఓ లక్ష్మి నం ృసింహ, ఎంఈఓ1 నరసింహ రెడ్డి, ఎంఈఓ2 రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.

# బలమైన సమాజ నిర్మాణానికి పాఠశాలే పునాది

**రాయదుర్గం, ఉద్దేహాల్ పిటిఎం సమావేశాల్లో ఎమ్మెల్యే కాలవ**



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : నైతిక విలువలతో కూడిన బలమైన సమాజ నిర్మాణానికి పాఠశాల దశలోనే పునాది పడాలని విద్యార్థులకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. రాయదుర్గం, ఉద్దేహాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ, తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు అత్యంత ప్రతిభావంతులని గుర్తుచేశారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అవగాహన శక్తిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యనే అందుకు ప్రభల నిదర్శనమన్నారు.

**సెల్ ఫోన్, టీవీ, ఇంటర్నెట్ మాయలో పడొద్దు :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం శుద్ధితో పనిచేస్తుందన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన కోసం కష్టపడి చదవాలన్నారు. పిల్లల భవిష్యత్తు పాఠశాల తరగతి గదుల్లోనే ముడిపడి ఉందన్నారు. మంచి సమాజ నిర్మాణం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఇటీవల కాలంలో సెల్ఫోన్, టీవీ, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు యువతను చెడు మార్గంలో పయనింపచేసే విధంగా ఉంటున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. వ్యక్తుల మధ్య ప్రేమ, అభిమానం, సర్దుబాట్లు, ఇచ్చిపుచ్చుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. మనకు ఉన్న దాంట్లో కొంత పక్క వారికి ఇవ్వడంలో ఉన్న తృప్తి, ప్రశాంతత మారేందులో లభించదని ఎమ్మెల్యే వివరించారు.

# 30 ఏళ్లుగా మరణ ధ్రువీకరణ కోసం పోరాటం

**బంధువుల ఒత్తిడి !!**

**అధికారుల నిర్లక్ష్యం కలసి న్యాయం దూరమైంది!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంట పల్లి గ్రామానికి చెందిన బత్తల కుటుంబం విషాదం, అన్యాయంతో నిండిన కథ ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. 30 ఏళ్ల క్రితం మరణించిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పటికీ జారీ కాకపోవడం స్థానిక అధికారుల నిర్లక్ష్యానికే నిదర్శనం అని బాధితుడు ఆరోపిస్తున్నాడు.

**30 ఏళ్ల క్రితం మరణించిన తండ్రికి ఇప్పటికీ ధ్రువీకరణ లేదు!!**

ఈ గ్రామానికి చెందిన బత్తల షణ్ముఖయ్య సుమారు మూడు దశాబ్దాల క్రితం మరణించారు. కానీ ఆయన మరణ ధ్రువీకరణ పత్రం అప్పటి నుంచి నేటి వరకు ఏ అధికారులూ జారీ చేయలేదు. "ఎక్కడ అడిగినా తిరగమంటూ, ఏదో ఒక కారణం చెబుతూ సంవత్సరాలు గడిచిపోయాయి" అని బాధితుడు సోమశేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

**తండ్రి ఆస్తిని తనే అనుభవిస్తున్న పెద్ద సోదరుడు**

షణ్ముఖయ్యకు ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు,పెద్దప్ప, నడిపి పెద్దప్ప, షణ్ముఖయ్య. వీరిలో పెద్దప్ప మినహా ఇద్దరూ మరణించారు. అయితే చనిపోయిన సోదరుల ఆస్తిని పెద్దప్ప మరియు అతని పిల్లలు పూర్తిగా స్వాధీనపరుచుకొని దశాబ్దాలుగా వినియోగిస్తున్నారని గ్రామస్థులూ చెబుతున్నారు.బాధితుడు సోమశేఖర్ ప్రకారం"నా తండ్రి ఆస్తిపై నాకు పూర్తి హక్కు ఉన్నా, సర్టిఫికేట్ ఇవ్వకుండా పెద్దప్ప గారు రాజకీయ ఒత్తిడి చూపిస్తున్నారు. అధికారులు కూడా వారి మాటే వింటున్నారు" అని ఆరోపించాడు. షణ్ముఖయ్యకు ఏకైక సంతానం అయిన బత్తల సోమశేఖర్ తన తండ్రి ఆస్తి కోసం 20 ఏళ్లుగా చట్టపరంగా పోరాడుతున్నాడు.ఆస్తి హక్కు రుజువు చేయాలంటే ముందు తండ్రి మరణ ధ్రువీకరణ అవసరం. కానీ అది లేకపోవడంతో అతడు విద్య, ఉపాధి, జీవనోపాధి అన్నింటిలోనూ కష్టాలను ఎదుర్కొంటున్నాడు.25 రోజులుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదుతండ్రి మరణ ధ్రువీకరణ పత్రం కోసం!బుక్కరాయసముద్రం తహసిల్దార్ కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు,ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకున్నట్లు,కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలోనూ అర్జీ సమర్పించినట్లు,సోమశేఖర్ వివరించాడు.అయినా కూడా "అదిగో%-%ఇదిగో" అంటూ అధికారుల కాలయాపన కొనసాగుతూనే ఉందని చెప్పారు.

**రాజకీయ ఒత్తిడి ఉందా?** గ్రామస్థుల ద్వారా తెలుస్తున్న వివరాల ప్రకారం పెద్దప్పకు స్థానికంగా కొంత రాజకీయ అనుసరణ ఉంది. ఆ ఒత్తిడితోనే అధికారుల పనితీరు నెమ్మదిగా జరిగుతోందా? ధ్రువీకరణ పత్రం ఏదో కారణంతో ఉద్దేశపూర్వకంగా ఆలస్యం అవుతోందా?ఇవి ప్రజల్లోనే కాదు, బాధితుడిలో కూడా అనుమానాలుగా పెరుగుతున్న ప్రశ్నలు.

**బాధితుడి విజ్ఞప్తి** "నాకు న్యాయం కావాలి. నా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం వెంటనే జారీ చేసి, నా హక్కులు తిరిగి తెచ్చుకునే అవకాశం ఇవ్వాలి" అని సోమశేఖర్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చాడు.

తండ్రి ఆస్తిపై హక్కు కోసం ఒక కుమారుడు 20 ఏళ్లుగా పోరాడుతున్న ఈ కథ, గ్రామీణ ప్రాంతాల్లో అధికార వ్యవస్థలోని లోపాలను బయటపెడుతుంది. మరణ ధ్రువీకరణ వంటి ప్రాథమిక పత్రం కోసం కూడా రాజకీయ ఒత్తిడులు కదిలే పరిస్థితి వేళ్ళుచూపిస్తోంది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పవర్ గ్రిడ్ పనులను నిలిపివేయిస్తా..!

**- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్**
**జేసీ ప్రభాకర్ రెడ్డి హుకుం జారీ**



తాడిపత్రి, మేజర్ న్యూస్: ఈనెల 15వ తేదీ నుంచి తాడిపత్రి నియోజకవర్గంలో కొనసాగుతున్న పవర్ గ్రిడ్ పనులను నిలిపి వేయిస్తానని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి హుకుం జారీ చేశారు. తాడిపత్రి మండల పరిధిలో ఎర్రగుంటపల్లి రైతు గంగాధర్ శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కలకలం రేపింది. ఇందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన హైదరాబాదులోని తన నివాసం నుండి ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియో సారాంశం ఇలా ఉంది. రైతుల పొలాల్లో పవర్ గ్రిడ్ పనులను చేస్తున్న సదరు కంపెనీలు ఆయా జిల్లాల్లో, ఆయా ప్రాంతాల్లో ఉన్న మార్కెట్ విలువ మేరకు రైతుల నుండి సేకరిస్తున్న భూములకు ధరను నిర్ణయించాల్సి ఉందన్నారు. అయితే పవర్ గ్రిడ్ సంస్థలు ఈ నియమ నిబంధనలను ఏమాత్రం పాటించడం లేదన్నారు. పవర్ గ్రిడ్ సంస్థలు చెల్లిస్తున్న రేటు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ఇందుకు మనస్థాపం తో ఎర్రగుంటపల్లిలో రైతు గంగాధర్ ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలిసి వేసిందన్నారు. అందుకే తాడిపత్రి నియోజకవర్గం రైతులందరికీ ఒక పిలుపునిచ్చారు. నేటి నుండే పవర్ గ్రిడ్ పనులు కొనసాగుతున్న రైతులందరూ ఆ పనులను నిలిపివేయించాలని కోరారు. తాను ఈనెల 15వ తేదీన తాడిపత్రికి చేరుకుంటానన్నారు. తన నియోజకవర్గంలో పవర్ గ్రిడ్ సంస్థలు కాలు మోపినప్పటి నుంచి తాను గమనిస్తూనే ఉన్నానన్నారు. రైతులకు పరిహారం అందించే విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. వాస్తవంగా రైతుల నుండి భూములు సేకరించే సమయంలో కలెక్టరు, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దారు వంటి అధికారులు భూములు కోల్పోయే రైతులను సమావేశపరిచి ఓ అంగీకారానికి రావాల్సి ఉందన్నారు. అయితే దీనిని అటు అధికారులు కానీ ఇటు పవర్ గ్రిడ్ సంస్థలు గాని ఏమాత్రం పాటించడం లేదన్నారు. ఇదే విషయమై తాను గతంలో ఉన్న కలెక్టర్ కు, ప్రస్తుతమున్న కలెక్టర్ కు ఇదివరకే వినతిపత్రం అందజేశానన్నారు. అయితే రైతుల మొరను ఏమాత్రం లెక్కచేయకుండా యాడికి మండలం, రాయల చెరువు గ్రామంలో తాడిపత్రి ఏసిపి రోహిత్ కుమార్ చౌదరి దగ్గరుండి పవర్ గ్రిడ్ పనులను ప్రారంభింప జేశారన్నారు. శుక్రవారం రోజు ఎర్రగుంటపల్లి గ్రామ రైతు ఆత్మహత్యయత్నంతో తాను సహనం కోల్పోయానన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో పవర్ గ్రిడ్ సంస్థల పెత్తనాన్ని ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. తనతోపాటు జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లో పవర్ గ్రిడ్ సంస్థల బాధితులు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.